# ధన్యజీవి

శ్రీ యం. యన్. నారాయణరావ్

అదియొక గాఢాంధకారమయిన రాత్రి. చెవులు చిల్లులు పడేటట్లు భోరున కురుస్తూంది వర్షం. మ్యునిసిపాలిటీవారు త్రవ్విన కాలువలు పూర్తిగా నీటితోనిండి, రోడ్డుమీదకు ప్రవహిస్తున్నది నీరు. ఆచెట్టు కింద, ఈచెట్టుకింద, ఆరోజు తము ముష్టెత్తి తెచ్చుకున్న బియ్యంతో గంజితాగి పడుకున్న బీదవాళ్లు, ఆ వర్షంలో ఆ కఠినమైన చలిబాధ పడలేక దగ్గరగా వుండే పంచలలో బుర్ర దాచుకుందామని పిల్లపాపలతో పరిగెడ్తున్నారు. గొప్పవాళ్లు వాళ్ల మేడలలో, ఎత్తయినమంచాలపైని, మెత్తగావుండే పరుపల మీద మూడంకె వేసి, తలనిండా ముసుగుతన్ని నిద్రపోతున్నారు ప్రపంచంతో తమకు సంబంధం లేదన్నట్లుగా.

అలాంటి సమయంలో విశాఖపట్టణం వాస్తవ్యుడు రామశర్మ తనమేడమీద ఒంటరిగా కూర్చుండి ఆలోచిస్తున్నాడు ఏమిటో. క్రిందవరండాలో చప్పుడు వినబడిం దతనికి. వెంటనే తన బ్యాటరీలైటుపట్టుకొని చరచరా క్రిందకు దిగేడు.

"ఎవర్రా అక్కడ?"

..............

"మాటాడవేం" అన్నాడు కొంచెం గట్టిగా (మెల్లిగా) 'నేనేబాబూ'

రామశర్మ తన బ్యాటరీలైటు ఆ మనిషి మీద ఫోకసుచేసాడు. చిరిగిపోయినచొక్కా తొడుక్కొని, క్రిందనో చిరిగిపోయిన పంచె కట్టుకొని, చలికి గజగజలాడ్తూ, తన్ని అక్కడ నుంచి తగిలేస్తాడేమోఅని భయపడ్తున్నట్లుగా తనవేపే చూస్తున్న కుర్రవాడిని చూసాడు రామశర్మ. వాడిదీనస్థితి చూసేసరికి గుండె కరిగిపోయిందతనకి. పాపం! ఇంకా ఇలాంటివాళ్లెంతమందియున్నారో అని తలపోసాడు యీ పాడుప్రపంచంలో.

"అయితే ఇక్కడి కెందుకొచ్చావ్"

అనుగ్రహించండిబాబయ్యా, చలిబాధ పడలేక ఆకలేస్తుందికూడ. ఏమైన తిండాని కిస్తారూ. నిన్నరాత్రి తిన్నగంజి, అన్నం."

(జాలితో) "నిన్న రాత్రినించీ తిండి లేదురా నీకు"

"లేదండి"

"అయితే నాతో మీదకురా" అన్నాడు రామశర్మ. కుర్రాడు కొంచెం సందేహిస్తూ లోపలికి వెళ్లేడు అతనితో.

తడిసిపోయినబట్టల్ని వదిలించి పొడి బట్టలిచ్చేడు కట్టుకోడానికి. కొన్ని బిస్కట్లు, పాలు తెచ్చి ముందర బెట్టేడు.

"తిను" — (అన్నాడు వాడి పక్కగా నిలబడి)

(మిగతా 16-వ పేజీలో)

(13-వ పేజీ తరువాయి)

(మెల్లిగా తింటూ) "మీరు చాల దయగలవారండి. మీరు నాకంటికి దేవుడు లాగ అగపడ్తున్నారు."

"ఇదేవంత గొప్పపని కాదులే. అవును కాని, నీకు నాన్న, అమ్మ ఉన్నారా?"

"నాన్నసంగతి నాకు తెలీదు. అమ్మ మాత్రం వుండేది. నాలుగేళ్లయింది మా అమ్మకూడ నన్ను విడిచిపెట్టేసింది," అన్నాడు కళ్లంట నీళ్లుకారుస్తూ.

"నీకెన్నేళ్లు ఇప్పుడు?"

"ఏమో నాకు తెలీదు"

"సరేలే. ఈరోజు లగాయతు నువ్వు నావద్దనేవుండిపో. ఏం?

*

కుర్రాడి కళ్ల వెంట నీళ్లు కారాయి ఎందుకో.

"నాన్నా" అన్నాడు పిల్లవాడు.

"నాయనా" అన్నది జవాబు;

... ... ... ... ... ...

... ... ... ... ... ...

రామశర్మ మునుపల్లా కొడుకులులేరు, భార్యలేదని విచారిస్తూవుండేవాడు. ఎలాగైతేనేం ఒకకుర్రాడుదొరికేడు. అష్టకష్టాలు పడి పెంచుతున్నాడు ఆ కుర్రాడ్ని తన ప్రాణంలాగు. వాడిమీద తనకి ఎందు కంత దయపుట్టిందో తనకే తెలీదు. మెల్లిగా ఇంటరు మీడియటు ప్యాసుచేయించేడు. ఇక ఇతన్ని వుద్యోగంలో పెట్టించాలనే వుద్దేశం లేకుండా ఒక సంఘసంస్కర్తగా తయారుచేసాడు శర్మ. అందుకు ప్రజలస్తుతికి పాత్రుడయ్యాడు రామశర్మ.

అంతకంటే ధన్యత ఏంకావాలి.

---

## "గృహలక్ష్మి"

శ్రీ కేసరిగారి సంపాదకత్వాన వెలువడుతూన్న 'గృహలక్ష్మి' జన్మదినోత్సవ సంచిక మాకార్యాలయం చేరింది.

నిజంగా అసలు గృహలక్ష్మే మా కార్యాలయానికి వచ్చిందరిటే ఆనాడు ప్రియమిత్రుని సందర్శించినట్లుంటుంది ఎంచేతనో, అందులో జన్మదినోత్సవం చేసుకుంది అంటే మరింత ఆనందమైంది మాకు. ఇంటింటా చదువదగిన యీ గృహలక్ష్మి ఆంధ్ర గృహిణులకు మరింత సేవ, సంస్కరణజేస్తూ సర్వతోముఖంగా వర్ధిల్లుగాక!


## మహాలక్ష్మి కవచము

మంత్రబద్ధమైన యీ తాయెత్తు ధరించిన స్త్రీ పురుషులకు పరస్పరప్రేమ, నిరుద్యోగుల కుద్యోగము, విద్యార్థులకు పరీక్షలందు జయము, వర్తకులకు వ్యాపారవృద్ధి, సంతానహీనులకు సత్సంతానము కలిగి, తలచిన కోర్కెలు ఫలించును. వెల పోస్టేజి సహా రు. 2-0-0 వెండికవచం రు. 3-2-0.

వసంతాశ్రమము: 1/26.
రాయపేట హైరోడ్డు,
రాయపేట : : మదరాసు.